Aide à l'Enfance de l'Inde et du Népal

# గాలికుంటు వ్యాధి

## Foot and Mouth Disease



అనంతపురంలోని చాలా మండలాలకు సన్న జీవాలే జీవనాధారం! గొర్రెల నుండి అధిక లాభాలు పొందేందుకు అనంతపురం మరియు చిత్తూరు జిల్లాల్లో అనువైనదిగా “నెల్లూరు" జాతిని పెంచుతున్నారు. కానీ పశువులకు సోకే వివిధ వ్యాధుల పట్ల రైతులు జాగ్రత్త వహించాలి. ఎందు కంటే వ్యాధుల వల్ల పశువులలో శక్తి , పునరుత్పత్తి మరియు పాల ఉత్పత్తి తగ్గిపోతుంది. ఇటువంటి వ్యాధులలో ముఖ్యమైనది గాలికుంటు వ్యాధి. ఈ వ్యాధి వర్షాకాలంలో పశువులకు సోకుతుంది కాబట్టి రైతులంతా అప్రమత్తంగా ఉండాలి.

ఈ వ్యాధి సోకడం వల్ల లేగ దూడలు, పెయ్యలు, పడ్డలు ఎక్కువ సంఖ్యలో మరణిస్తాయి, పాడి పశువులలో పాల దిగుబడి తగ్గి ఆర్థిక నష్టం కలుగుతుంది. చూడి పశువులలో పిండము పడిపోవచ్చు. వ్యాధి నుండి తేరుకొన్న పశువులు సకాలంలో చూడి కట్టవు. కాబట్టి వ్యాధులు రాకముందే సరైన సమయంలో రోగనిరోధక టీకాలు వేయించడం వల్ల పశువులను కాపాడవచ్చును.

### వ్యాధి కారణాలు:

ఈ వ్యాధి వైరస్ వలన వ్యాపిస్తుంది మరియు అంటువ్యాధి. పశువులలో ఉత్పాదకత తగ్గి అనారోగ్యం నుండి కోలుకునే శక్తి తగ్గుతుంది. ఈ వ్యాధిని గాలి అమ్మోరు, అమ్మ తల్లి వ్యాధి, పోచమ్మ రోగం, నోటి గాల్లు, కాళ్ళ గాల్లు అని కూడా అంటారు. ఈ సమస్య సంవత్సరంలో ఎప్పుడైనా రావచ్చు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ వ్యాధి ,వ్యాధి నిరోధకత తక్కువగా ఉన్న ఆవులకు, ఎద్దులకు, బర్రెలకు, గొర్రెలకు సోకే అవకాశం ఎక్కువ.

### వ్యాధి వ్యాప్తి:



- నోరు, కాలి వ్యాధికి గురైన పశువులలోని లాలాజలము, పాలు, వాటి పుండ్ల నుంచి కారే రసి లాంటి విసర్జనల వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుంది.
- ఈ వ్యాధికారక క్రిమి ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది.
- వ్యాధి పీడిత పశువుల నుంచి ఆరోగ్యంగా ఉన్న వాటికి కలుషిత ఆహారం, నీరు, వ్యవసాయ పనిముట్లు మొదలైన వాటి వల్ల, అలాగే కుక్కలు, పక్షులు, పొలం పనివారి రాకపోకల వల్ల కూడా వ్యాధి సంక్రమిస్తుంది
- వ్యాధిపీడిత పశువులను ఒకచోటి నుంచి మరొకచోటికి రవాణా చెయ్యటం వల్ల కూడా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది

## లక్షణాలు :

- జ్వరము 104 నుండి 106o F వరకు ఉంటుంది .
- పళ్ళ చిగుళ్ళు, నాలుక, ముట్టెలోపలి భాగాలలో, పుల్లు ఏర్పడతాయి .కాళ్ళ గిట్టలమధ్య పుల్లు ఏర్పడతాయి.
- నోటినుండి చొంగ కారుతుంది, దగ్గుతాయి.
- నోటిలో నొప్పివలన మేత మేయవు.
- కుంటుతూ నడుస్తాయి.
- పొదుగుపై బొబ్బలు ఏర్పడతాయి, పొదుగు వాపు వస్తుంది, పాల దిగుబడి తగ్గుతుంది .
- చూడి పశువులు, గొర్రెలు ఈసుకుపోతాయి .
- గిట్టలు వూడి పడిపోతాయి .
- గొర్రెపిల్లలు 90% మరణిస్తాయి .





## చికిత్స:

నోటిలోని,గిట్టల మధ్య పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణం లేదా బోరిక్ ఆసిడ్ ద్రావణం లేదా ఆక్రిఫ్లేవిన్ వంటి యాంటి సెప్టిక్ ద్రావణాలతో శుభ్రపరచాలి. నోటిలోని పుండ్లకు బోరోగ్లిసరిన్ను పూయాలి. అదేవిధంగా గిట్టల మధ్య పుండ్లకు సల్ఫర్ ఆయింట్మెంట్ను పూయాలి. గంజిని త్రాగించాలి.

## నివారణ:

- వ్యాధి సోకినపశువులను మందనుండి వేరుచేయాలి.
- గాలి కుంటు వ్యాధి టీకా , లేదా రక్షా ఎఫ్.ఎమ్.డి. టీకాను 4 నెలల వయసులో మొదటి డోస్ ఇచ్చి, తిరిగి ప్రతి 6 మాసాల కొకసారి చర్మం క్రింద ఇప్పించాలి.
- పశువుల శాలలను క్రిమిసంహారక మందులతో సోడియం హైడ్రాక్సైడ్, 2 శాతం ఫార్మాలిన్. 4 శాతం సోడియం కార్బోనేట్ వంటి మందులతో శుభ్రం చేయడం వల్ల వైరస్ నశిస్తుంది

కురబలకోట ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్స్
మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
జంగాలపల్లి, కడప మెయిన్ రోడ్డు అంగళ్ళు పోస్టు,
కురబలకోట మండలం, చిత్తూరు జిల్లా - 517350
ఫోన్: 9666 259071

వాల్మీకిపురం ఫార్మర్ ప్రొడ్యూసర్స్
మ్యూచువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
పాత సొసైటీ బిల్డింగ్, బైపాస్ రోడ్డు
వాల్మీకిపురం మండలం, చిత్తూరు జిల్లా - 517299
ఫోన్: 9666 259071

నల్లమాడ మండల వ్యవసాయ ఉత్పత్తి దారుల
పరస్పర సహాయక సహకార సమాఖ్య లిమిటెడ్
సి ఈ ఓ పేరు; ఎన్ నర్సింహప్ప
ఫోన్ నెంబర్: 8886468544
మండల్: నల్లమాడ విలేజ్
అనంతపురం
పిన్ కోడ్: 515501

శ్రీ సిద్దేశ్వర వ్యవసాయ ఉత్పత్తి దారుల
పరస్పర సహాయక సహకార సంఘం
సి ఈ ఓ పేరు ; నాగేంద్ర
ఫోన్ నెంబర్: 9502466580
మండల్: గుడిబండ విలేజ్
అనంతపురం
పిన్ కోడ్: 515271